




# కెరటం న్యూస్

( సామాన్యుడి ఆయుధం )

Published from.. Hyderabad, Khammam, Warangal, Nalgonda

సంపుటి : 04 సంచిక : 246 | ఆదివారం 07- సెప్టెంబర్ 2025 | ఎడిటర్ : వనం నాగయ్య | పేజీలు : 4 ఫోన్ : 9441877695








## కర్ణాటక డిప్యూటీ సీఎంతో మంత్రి ఉత్తమ్ దంపతుల భేటీ.. గంటకు పైగా చర్చ



న్యూస్ డెస్క్, 06 సెప్టెంబర్ (కెరటం న్యూస్): రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఆయన సతీమణి కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ తో భేటీ అయ్యారు. శనివారం బెంగుళూరులోని డీకే నివాసానికి వెళ్లిన వీరు ఆయనతో సమావేశమయ్యారు.



# హైదరాబాద్‌లో డ్రగ్స్ ఫ్యాక్టరీ గుట్టు రట్టు

- రూ.12,000 కోట్ల విలువైన ఎండీ డ్రగ్ పట్టివేత
- డ్రగ్స్ తయారీకి ఏకంగా ఫ్యాక్టరీ ఏర్పాటు


న్యూస్ డెస్క్, 06 సెప్టెంబర్ (కెరటం న్యూస్): హైదరాబాద్‌లో భారీ డ్రగ్స్ ఫ్యాక్టరీని అధికారులు సీజ్ చేశారు. సమాచారం మేరకు.. మహారాష్ట్ర క్రైమ్ బ్రాంచ్ అధికారులు నగరంలోని చర్లపల్లిలో సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు. డ్రగ్స్ ఫ్యాక్టరీని సీజ్ చేసిన పోలీసులు.. మొత్తం రూ.12 వేల కోట్ల విలువైన డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. అలాగే 32 వేల లీటర్ల రా మెటీరియల్‌ను సీజ్ చేశారు. మొత్తం 13 మందిని అరెస్ట్ చేశారు. తయారీదారులు, సరఫరాదారుల నెట్‌వర్క్‌ను అధికారులు గుట్టురట్టు చేశారు. ఇక్కడి నుంచి దేశవ్యాప్తంగా డ్రగ్స్ సరఫరా అవుతున్నట్లు గర్తించారు. కెమికల్ ఫ్యాక్టరీ పేరుతో ఈ దందా చేస్తున్నట్లు పోలీసు విచారణలో తెలిసింది. బంగ్లాదేశీ మహిళను ఇటీవల పోలీసులు అరెస్ట్ చేశారు.

## రాష్ట్రపతి ముర్ముతో ప్రధాని మోడీ భేటీ



న్యూస్ డెస్క్, 06 సెప్టెంబర్ (కెరటం న్యూస్): భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తో ప్రధాని నరేంద్ర మోడీ భేటీ అయ్యారు. శనివారం సాయంత్రం ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ లో ఆమె అధికారిక నివాసంలో రాష్ట్రపతితో ప్రధాని సమావేశమై పలు కీలక అంశాలపై చర్చిస్తున్నట్లు తెలుస్తుంది

## ఆ యుద్ధం ఆపడం ఈజీ అనుకున్నా ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు



న్యూస్ డెస్క్, 06 సెప్టెంబర్ (కెరటం న్యూస్): 'అధికారంలోకి వస్తే ఒక్క రోజులోనే రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించేస్తా' – అధ్యక్ష ఎన్నికల సమయంలో ట్రంప్ పదే పదే చెప్పిన మాట ఇది. అయితే, ఆ హామీని తాను నెరవేర్చలేకపోతున్నానని ట్రంప్ తాజాగా అంగీకరించారు.

## దేవాలయాల అభివృద్ధే ధ్యేయం : మంత్రి కొండా సురేఖ

న్యూస్ డెస్క్, 06 సెప్టెంబర్ (కెరటం న్యూస్): రాష్ట్రంలోని దేవాలయాల అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ తో ముందుకు సాగుతోందని రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయ శాఖ మాత్యులు కొండా సురేఖ అన్నారు.



## బీసీ 42% రిజర్వేషన్ల కోసమే మా పోరాటం - కల్వకుంట్ల కవిత



న్యూస్ డెస్క్, 06 సెప్టెంబర్ (కెరటం న్యూస్): తెలంగాణ జాగృతి లో బీసీ నాయకులు చేరిక షురూ అయింది. శనివారం బంజారాహిల్స్‌లోని జాగృతి కార్యాలయంలో అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వారికి కండువాలు కప్పి జాగృతిలోకి ఆహ్వానించారు. 2001 నుంచి కేసీఆర్ వెంట తెలంగాణ ఉద్యమంలో కలిసి నడిచిన జీహెచ్ఎంసీ మాజీ కార్పొరేటర్ గోపు సదానందం, సంచార జాతుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోల శ్రీనివాస్, అరె కటిక సంఘం సురేందర్ తమ అనుచరులతో కలిసి జాగృతిలో చేరారు. బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం కల్వకుంట్ల కవిత చేస్తున్న కృషిని గుర్తించే తాము జాగృతిలో చేరుతున్నామని వారు ప్రకటించారు. 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు విశ్రమించేది లేదని వారు పేర్కొన్నారు.

# కేటీఆర్, హరీష్ రావులతో కేసీఆర్.. ఫామ్ హౌస్ లో కీలక భేటీ..



న్యూస్ డెస్క్, 06 సెప్టెంబర్ (కెరటం న్యూస్): మాజీ సీఎం కేసీఆర్ తో మాజీ మంత్రులు హరీశ్ రావు, కేటీఆర్ భేటీ అయ్యారు. ఇవాళ ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో ఈ భేటీ జరిగింది. సమావేశంలో మాజీ మంత్రి లక్ష్మారెడ్డి, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, శంబిపూర్ రాజు కూడా పాల్గొన్నారు. తెలంగాణ రాజకీయాల్లో తాజా పరిణామా లు, పార్టీ భవిష్యత్ వ్యూహాలపై చర్చించినట్టు సమాచారం. ఈ సమావేశానికి పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డిన కూడా పిలవడంతో కవిత ఆరోపణల మీదే చర్చిస్తున్నారనే అనే అనుమానాలు కలుగుతున్నాయి. ఈ సమావేశంలో కేటీఆర్ ఉదయం నుంచి ఉండగా, లక్ష్మారెడ్డి, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, శంబిపూర్ రాజు వరుసగా కేసీఆర్ నివాసానికి చేరుకున్నారు.

# ఆమె విజ్ఞతకే వదిలేస్తున్న

- కవిత వ్యాఖ్యలపై తొలిసారి స్పందించిన హరీష్ రావు
- నా జీవితం తెరిచిన పుస్తకం
- కేసీఆర్ నాయకత్వంలో వందకు వందశాతం మళ్లీ అధికారంలోకి వస్తాం



న్యూస్ డెస్క్, 06 సెప్టెంబర్ (కెరటం న్యూస్): తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వ్యాఖ్యలపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు తొలిసారి స్పందించారు. శనివారం తెల్లవారుజామున మీడియా ఛానల్ ప్రతినిధులతో ఆయన మాట్లాడుతూ.. 'నా జీవితం తెరిచిన పుస్తకం. కొందరు నాయకులు, పార్టీలు చేసిన ఆరోపణలే కవిత కూడా చేశారు. ఇందులో కొత్తేం లేదు. కవిత వ్యాఖ్యలు ఆమె విజ్ఞతకే వదిలేస్తున్నాను. తెలంగాణ రాష్ట్ర సాధనలో నా నిబద్ధత ఏంటో అందరికీ తెలుసు. తెలంగాణ ద్రోహుల నుంచి రాష్ట్రాన్ని కాపాడుకుంటాం.

## కమీషన్లు రావనే కేసీఆర్ ఆ పని చేయలేదు: పొంగులేటి



న్యూస్ డెస్క్, 06 సెప్టెంబర్ (కెరటం న్యూస్): కల్వకుంట్ల కుటుంబం పదేళ్లలో భారీగా అవినీతికి పాల్పడిందని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో 8 లక్షల 19 వేల కోట్ల రూపాయల అప్పుల భారం ప్రజలపై మోపిందని ఆక్షేపించారు. శనివారం వనపర్తి జిల్లాలోని పెద్దమందడి మండలం మంగంపల్లిలో ఇందిరమ్మ ఇండ్లకు గృహప్రవేశం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.



- భక్తిశ్రద్ధలతో ఖైరతాబాద్ మహా గణపతి నిమజ్జనం
- 70 అడుగుల క్రేన్ సాయంతో గంగమ్మ ఒడికి బడా గణేశ్
- భక్తుల నినాదాల మధ్య ఖైరతాబాద్ గణనాథుడికి ఘన వీడ్కోలు

# గంగమ్మ ఒడికి మహా గణపతి..

న్యూస్ డెస్క్, 06 సెప్టెంబర్ (కెరటం న్యూస్): ఖైరతాబాద్ మహా గణపతికి కనివినీ ఎరుగని రీతిలో భక్తజనం ఘనంగా వీడ్కోలు పలికారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ మార్గ్ వద్ద ఏర్పాటు చేసిన బాహుబలి క్రేన్ పాయింట్ 4 దగ్గర బడా గణపతి నిమజ్జనం అనుకున్న సమయానికే ప్రశాంతంగా ముగిసింది. వేలాది భక్తులు 'గణపతి బప్పా మోరియా' అని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ.. మళ్లీ తిరిగి రావయ్యా వినాయకా.. అంటూ వైభవోపేతంగా సాగనంపారు. నిమజ్జనానికి ముందు ఉత్సవ సమితి సభ్యులు శాస్త్రోక్తంగా తుదిపూజలు నిర్వహించారు.

ఈ ఏడాది 69 అడుగుల ఎత్తుతో శ్రీ విశ్వశాంతి మహాశక్తి గణపతిగా ఖైరతాబాద్ బడా గణపతి భక్తులకు దర్శనమిచ్చాడు. 69 అడుగుల ఎత్తు, 28 అడుగుల వెడల్పుతో ఉన్న ఈ విగ్రహం విశేషంగా ఆకట్టుకుంది. ఇది ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవాల 71వ సంవత్సరం. కోట్లాది మంది భక్తులను నవరాత్రుల్లో బడా గణేషుని దర్శనం చేసుకుని పరవశించిపోయారు. తొమ్మిది రోజుల పూజల అనంతరం సరిగ్గా ఉదయం 7 గంటలకు ఖైరతాబాద్ గణేషుని శోభాయాత్ర ఆరంభమైంది. వెల్డింగ్ వర్క్, టెలిఫోన్ భవన్, తెలుగు తల్లి ఫ్లైఓవర్, సచివాలయం, ఎన్టీఆర్ మార్గ్ మీదుగా వినాయకుడి రథయాత్ర కన్నులపండువగా సాగింది. మధ్యాహ్నం 12 గంటల కల్లా ట్యాంక్ బండ్ చేరుకుంది.

## వినాయక నిమజ్జన వేడుకల్లో ఆకస్మికంగా ప్రత్యక్షమైన సీఎం

- భద్రతా ఏర్పాట్లను తనిఖీ చేసి భక్తులతో ముచ్చటించిన సీఎం
- అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించిన సీఎం రేవంత్ రెడ్డి



# దేవాలయాల అభివృద్ధే ధ్యేయం

## : మంత్రి కొండా సురేఖ



**న్యూస్ డెస్క్, 06 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** రాష్ట్రంలోని దేవాలయాల అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ తో ముందుకు సాగుతోందని రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయ శాఖ మాత్యులు శ్రీమతి కొండా సురేఖ అన్నారు. శనివారం మంత్రి కొండా సురేఖ వరంగల్ (తూర్పు) నియోజకవర్గంలోని ఆరు దేవాలయాలకు 4.35 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టే అభివృద్ధి పనులకు నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా దేశాయిపేటలోని శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో స్వామి వారి జన్మదినం సందర్భంగా కోటి దీపాలను వెలిగించే కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ పాల్గొని ఒత్తులు వెలిగించారు.

అనంతరం మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. మట్టేవాడ భోగేశ్వర స్వామి దేవాలయం, దేశాయిపేట రంగనాయక స్వామి దేవాలయం, కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయం, గోవిందరాజుల గుట్ట వద్ద ఆంజనేయ స్వామి దేవాలయం నిర్మాణం, కాశీ విశ్వేశ్వర రంగనాయక స్వామి దేవాలయం కాశిబుగ్గ, అబ్బని కుంట లోని మహేశ్వరి దేవాలయాల అభివృద్ధి నవీకరణ పనులకు నేడు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని ప్రతి దేవాలయాన్ని అభివృద్ధి చేస్తామని మంత్రి తెలిపారు. అభివృద్ధి పనులను నాణ్యతతో చేపట్టి వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తులకు సౌకర్యార్థంగా ఉండే విధంగా ప్రణాళిక బద్దంగా ఆలయాల్లో నిర్మాణాలు చేపట్టాలని, ఆలయాలకు రంగులు వేసి కొత్తదనాన్ని తీసుకురావాలని ఈ సందర్భంగా మంత్రి సూచించారు. తూర్పు నియోజకవర్గానికి 18 దేవాలయాల అభివృద్ధి పనులకు మంజూరు చేశామని, అందులో భాగంగా నేడు ఆరు దేవాలయాల అభివృద్ధి పనులను ప్రారంభించుకోవడం జరిగిందన్నారు.

మిగిలిన దేవాలయాల అభివృద్ధి పనులను త్వరలో శంకుస్థాపన చేస్తామన్నారు. దశలవారీగా అన్ని ఆలయాల అభివృద్ధి, నవీకరణ, పునరుద్ధరణ చేయడతామని తెలిపారు. కాకతీయుల కాలం నాటి చారిత్రాత్మక దేవాలయాలు వరంగల్ లో అధికంగా ఉన్నందున వాటిని పునరుద్ధరణ చేసి భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. పురావస్తు, పర్యాటక శాఖలకు సంబంధించిన దేవాలయాలను కూడా అభివృద్ధి చేయుటకుగాను ఆయా శాఖల నుంచి అనుమతి కొరకు జిల్లా కలెక్టర్ తగు చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. పురావస్తు శాఖ వారి అనుమతి మంజూరైన తదుపరి ఆయా దేవాలయం అభివృద్ధి చేస్తామని, దేవదాయ శాఖకు సంబంధించిన అన్ని దేవాలయాలకు, దేవాదాయ ధర్మదాయ శాఖ మంత్రిగా తాను నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్లు రామ తేజస్వి శిరీష్ కావేటి కవిత చింతాకుల అనిల్ కుమార్ ఓని స్వర్ణలత భాస్కర్ సోమిశెట్టి ప్రవీణ్ కుమార్ ఎండోమెంట్ అధికారి సునీత, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆ యుద్ధం ఆపడం ఈజీ అనుకున్నా కానీ..

## ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు



**న్యూస్ డెస్క్, 06 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** 'అధికారంలోకి వస్తే ఒక్క రోజులోనే రష్యా–ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించేస్తా' – అధ్యక్ష ఎన్నికల సమయంలో డొనాల్డ్ ట్రంప్ పదే పదే చెప్పిన మాట ఇది. అయితే, ఆ హామీని తాను నెరవేర్చలేకపోతున్నానని ట్రంప్ తాజాగా అంగీకరించారు. ఆ యుద్ధం ఆపడం చాలా ఈజీ అనుకున్నానని, కానీ, తన హయాంలో చూసిన అత్యంత క్లిష్టమైన ఘర్షణ ఇదేనని వ్యాఖ్యానించారు.

అమెరికా కాంగ్రెస్ సభ్యులకు ట్రంప్ వైట్‌హౌస్‌లో ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటివరకు ప్రపంచవ్యాప్తంగా ఏడు సుదీర్ఘ యుద్ధాలను తాను ఆపానని మరోసారి చాటింపు వేసుకున్నారు. అయితే, రష్యా–ఉక్రెయిన్ యుద్ధాన్ని మాత్రం ఆపలేకపోయానని తెలిపారు."గత ఏడు నెలల కాలంలో నేను చేసినంతగా ఎవరూ చేయలేదు. ఏడు యుద్ధాలను ఆపా. 31 ఏళ్లుగా కొనసాగుతున్న ఓ ఘర్షణ ముగియడం అసాధ్యమని అంతా అనుకున్నారు. కానీ, నేను వెళ్లి రెండు గంటల్లో దాన్ని ముగించా. 35–37 ఏళ్లుగా జరుగుతున్న యుద్ధాలను కూడా ఆపా. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తో నాకు ఉన్న స్నేహబంధం కారణంగా మాస్కో–కీవ్ యుద్ధాన్ని ముగించడం చాలా సులువైన పని అని భావించా. కానీ, అది అంత ఈజీ కాదు. ఈ రెండు దేశాల మధ్య ఘర్షణను ఆపడం అత్యంత కష్టతరంగా మారింది" అని ట్రంప్ వెల్లడించారు.

రష్యా–ఉక్రెయిన్ మధ్య శాంతి ఒప్పందం కోసం ట్రంప్ గత కొంతకాలంగా తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఇటీవల అలాస్కా వేదికగా రష్యా అధ్యక్షుడు పుతిన్‌తోనూ భేటీ అయ్యారు. ఆ చర్చలు ఫలప్రదమైనట్లు ట్రంప్ చెబుతున్నప్పటికీ.. కాల్పుల విరమణకు అధికారిక ఒప్పందం మాత్రం జరగట్లేదు.

# తెలంగాణలో పింఛన్లు పెంచే వరకు ఉద్యమం: మందకృష్ణ మాదిగ



**న్యూస్ డెస్క్ 06 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** తెలంగాణలో పింఛన్లు పెంచే వరకు ప్రభుత్వంపై ఉద్యమాలు చేపడుతూనే ఉంటుందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు . శనివారం మంచిర్యాల జిల్లా తాండూర్ మండలంలోని సుమంగళి ఫంక్షన్ హాల్‌లో చేపట్టిన మహా గర్జన సన్నాహక సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 2004లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత రూ.200కు పెంచారని , దశలవారీగా ఎమ్మార్పీఎస్ చేసిన పోరాటలతోనే 2014లో అన్ని పార్టీలు వేయి రూపాయల పెన్షన్ ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టాయని గుర్తు చేశారు. తమ పోరాటాల ఫలితంగానే ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో వెయ్యి రూపాయల పెన్షన్ పెంపు సాధ్యమైందన్నారు.

అనంతరం 2019 ఎన్నికల్లో కూడా ఎమ్మార్పీఎస్ ఒత్తిడితోనే రూ. 2 వేల పెన్షన్ పెంపు సాధ్యమైందన్నారు 2023లో రూ. 4వేల పెన్షన్‌ను ఇస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ 21 నెలలైనా ఆ ఊసే ఎత్తడం లేదని ఆరోపించారు. దివ్యాంగులు, వృద్ధులు, వితంతువులతో ఓట్లతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం పెన్షన్ పెంపును విస్మరించడం సరికాదన్నారు. ఈ పెన్షన్ పెంపు చేపట్టే వరకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఉద్యమాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు.

ఈనెల 8న జిల్లా కలెక్టరేట్ల ముట్టడి, 20న మండల తాసిల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన, హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారి దిగ్బంధం తోపాటు దశల వారి ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు చెన్నూరి సమ్మయ్య, నియోజకవర్గ ఇన్‌చార్జి జిలకర శంకర్, నాయకులు గణేష్, తదితరులు ఉన్నారు.

# బీసీ 42% రిజర్వేషన్ల కోసమే మా పోరాటం

## - కల్వకుంట్ల కవిత

రిజర్వేషపన్ల సాధన కోసం సమాలోచనలు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం పలువురు బీసీ సంఘాల నాయకులతో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సమావేశమయ్యారు. శనివారం బంజారాహిల్స్ లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో వివిధ బీసీ సంఘాల నాయకులతో ఆమె సమాలోచనలు జరిపారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. కామారెడ్డి డిక్లరేషన్‌ను అమలు చేయకుండానే కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలనే యోచనలో ఉందని.. అదే జరిగితే ఈ ప్రభుత్వానికి తగిన రీతిలో బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ జాగృతి, బీసీ సమాజం ఒత్తిడికి తలొగ్గి రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ, కౌన్సిల్ లో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ బిల్లులు పాస్ చేసిందే తప్ప వాటికి రాష్ట్రపతి ఆమోదం కోసం చిన్న ప్రయత్నం కూడా చేయలేదన్నారు. ప్రధాని వద్దకు అఖిలపక్షం తీసుకెళ్తామని అసెంబ్లీలో హామీ ఇచ్చి మాట తప్పిందన్నారు. కేంద్రం వద్ద బిల్లులు పెండింగ్ లో ఉండగానే రాష్ట్ర కేబినెట్ రిజర్వేషన్ల పెంపునకు చట్ట సవరణ చేస్తున్నట్టుగా ప్రకటించి ఆ ప్రతిపాదనలు గవర్నర్ కు పంపిందన్నారు. అటు కేంద్రం, ఇటు గవర్నర్ ను కలిసి రిజర్వేషన్లు సాధించేందుకు సీఎం రేవంత్ రెడ్డి కనీస ప్రయత్నాలు చేయలేదన్నారు. రాష్ట్ర అసెంబ్లీ పాస్ చేసిన బిల్లులను, కేంద్రం, కేబినెట్ తీర్మానాన్ని గవర్నర్ తొక్కిపెట్టినా న్యాయపోరాటం చేసి ఒత్తిడి తెచ్చే ప్రయత్నమేది చేయలేదన్నారు. బీసీలను మభ్యపెట్టేందుకు ఇటీవల అసెంబ్లీ, కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసి చట్ట సవరణ పేరుతో మళ్లీ మోసపూరిత రాజకీయాలకు తెరతీసిందన్నారు. స్థానిక సంస్థలతో పాటు విద్య, ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే వరకు జాగృతి ఆధ్వర్యంలో ఉద్యమాన్ని కొనసాగిస్తామని కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. రిజర్వేషన్ల సాధన కోసం బీసీ నాయకులు, వివిధ కులాల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి కార్యాచరణ ప్రకటిస్తామన్నారు.

# కర్ణాటక డిప్యూటీ సీఎంతో మంత్రి ఉత్తమ్ దంపతుల భేటీ.. గంటకు పైగా చర్చ

**న్యూస్ డెస్క్, 06 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఆయన సతీమణి కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ తో భేటీ అయ్యారు. శనివారం బెంగుళూరులోని డీకే నివాసానికి వెళ్లిన వీరు ఆయనతో సమావేశమయ్యారు. ఈ మేరకు డీకే శివకుమార్ ఎక్స్ వేదికగా ఉత్తమ్ దంపతుల భేటీ అయిన సమాచారాన్ని పోస్ట్ చేశారు. గంటకు పైగా జరిగిన ఈ సమావేశంలో తెలంగాణ అలాగే కర్ణాటక రాష్ట్రాల తాజా రాజకీయ పరిస్థితులు, రాజకీయంగా ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు, వివిధ అంశాలపై చర్చ జరిగినట్లుగా తెలుస్తోంది.

# వినాయక నిమజ్జన వేడుకల్లో ఆకస్మికంగా ప్రత్యక్షమైన సీఎం

**న్యూస్ డెస్క్, 06 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** నగర వ్యాప్తంగా వినాయక నిమజ్జనాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ట్యాంక్‌బండ్ వద్ద జరుగుతున్న గణేష్ నిమజ్జనాల వేడుకను సీఎం రేవంత్ రెడ్డి సందర్శించారు. ఎవరికీ ఎలాంటి సమాచారం ఇవ్వకుండా స్వయంగా ట్యాంక్‌బండ్‌కు సీఎం వచ్చినట్లు సమాచారం. నిమజ్జనాల నేపథ్యంలో అధికారులు చేసిన భద్రత ఏర్పాట్లను సీఎం పరిశీలించారు. అనంతరం ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని భక్తులను అడిగి తెలుసుకున్నారు.

సీఎం రేవంత్ రెడ్డి సాధారణ వ్యక్తిగా ట్యాంక్ బండ్ వద్దకు వచ్చి నిమజ్జనం ఏర్పాట్లు పరిశీలించారు. రేవంత్ రెడ్డి రావడంతో భారీగా ప్రజలు తరలివచ్చారు. ప్రజలకు అభివాదం చేస్తూ.. ముందుకు కదిలారు. అత్యంత తక్కువ సంఖ్యలో భద్రత సిబ్బందితో.. మూడు కార్ల ఎస్కార్ట్‌తో సీఎం ట్యాంక్‌బండ్‌కు చేరుకున్నారు. నిమజ్జనం జరుగుతున్న తీరును అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. గణేశ్ నిమజ్జనాల సందర్భంగా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్లాలని తెలిపారు. వినాయక నిర్వాహకులు, ప్రజలు అధికారులకు సహకరించాలని సీఎం స్పష్టం చేశారు.

# కేటీఆర్, హరీష్ రావులతో కేసీఆర్.. ఫామ్ హౌస్ లో కీలక భేటీ..



**న్యూస్ డెస్క్, 06 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** మాజీ సీఎం కేసీఆర్ తో మాజీ మంత్రులు హరీశ్ రావు, కేటీఆర్ భేటీ అయ్యారు. ఇవాళ ఎర్రవల్లి వ్యవసాయ క్షే త్రంలో ఈ భేటీ జరిగింది. సమావేశంలో మాజీ మంత్రి లక్ష్మారెడ్డి, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, శంబిపూర్ రాజు కూడా పాల్గొన్నారు. తెలంగాణ రాజకీయాల్లో తాజా పరిణామా లు, పార్టీ భవిష్యత్ వ్యూహాలపై చర్చించినట్టు సమాచారం. ఈ సమావేశానికి పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డిన కూడా పిలవడంతో కవిత ఆరోపణల మీదే చర్చిస్తున్నారనే అనే అనుమా నాలు కలుగుతున్నాయి. ఈ సమావేశంలో కేటీఆర్ ఉదయం నుంచి ఉండగా, లక్ష్మారెడ్డి, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, శంబిపూర్ రాజు వరుసగా కేసీఆర్ నివాసానికి చేరుకున్నారు. మాజీ మంత్రి హరీశ్ రావు కాస్త ఆలస్యంగా ఫామ్ హౌస్కు చేరుకున్నారు. తెల్లవారుజామునే ఆయన లండన్ నుంచి హైదరాబాద్ వచ్చారు. కవిత చేసిన ఆరోపణలపై ప్రధానంగా చర్చిం చినట్లుగా తెలుస్తోంది. సంతోష్ రావుతో కలిసి పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి భారీ అవినీతికి పా ల్పడ్డారని మోకిలా వద్ద రూ.750కోట్ల విల్లా ప్రాజెక్టులు నిర్మిస్తున్నారని ఆరోపించారు. ఈ క్రమంలో పోచంపల్లిని కూడా ఫామ్ హౌస్ కు పిలిపించడం ఆసక్తికరంగా మారింది. కాళేశ్వ రం అంశంపైనా చర్చించినట్లుగా తెలుస్తోంది. కవిత సొంత పార్టీ పెట్టే అవకాశాలపై కూడా చర్చించినట్టు ప్రచారం జరుగుతోంది. కవిత పార్టీ పెడితే అనుసరించాల్సిన వ్యూహంపైనా ఓ అభిప్రాయానికి వచ్చినట్లుగా తెలుస్తోంది.

# ఆమె విజ్ఞతకే వదిలేస్తున్న

**న్యూస్ డెస్క్, 06 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వ్యాఖ్యలపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు తొలిసారి స్పందించారు. శనివారం తెల్లవారుజామున మీడియా ఛానల్ ప్రతినిధులతో ఆయన మాట్లాడుతూ.. 'నా జీవితం తెరిచిన పుస్తకం. కొందరు నాయకులు, పార్టీలు చేసిన ఆరోపణలే కవిత కూడా చేశారు. ఇందులో కొత్తేం లేదు. కవిత వ్యాఖ్యలు ఆమె విజ్ఞతకే వదిలేస్తున్నాను. తెలంగాణ రాష్ట్ర సాధనలో నా నిబద్ధత ఏంటో అందరికీ తెలుసు. తెలంగాణ ద్రోహుల నుంచి రాష్ట్రాన్ని కాపాడుకుంటాం. కేసీఆర్ నాయకత్వంలో వందకు వందశాతం మళ్లీ అధికారంలోకి వస్తాం' అని హరీష్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం యూరియా లేక రైతులు గోస పడుతున్నారని, వరద ప్రాంత ప్రజలు అనేక ఇబ్బందుల్లో ఉన్నారని అన్నారు. వారికి ప్రభుత్వం అండగా ఉండాలని డిమాండ్ చేశారు. పదేళ్ల పాటు రాష్ట్ర రైతులను కేసీఆర్ కంటికి రెప్పలా కాపాడుకున్నారని చెప్పారు. పదేళ్ల పాటు కేసీఆర్ నిర్మించిన వ్యవస్థను రేవంత్ రెడ్డి ఉద్దేశపూర్వకంగా నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. కష్టాల్లో ఉన్న ప్రజలను ఆదుకునేందుకు, తెలంగాణ ద్రోహుల నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవడంపై తమ దృష్టి ఉంటుందని చెప్పారు. తాము రాష్ట్ర సాధనలో పోరాటం చేసినవాళ్లమని, రాష్ట్రాన్ని కాపాడుకోవడంలో బాధ్యత కలిగినవాళ్లమని.. తమ సమయం అంతా అందుకోసమే వెచ్చిస్తామని తెలిపారు.

# హైదరాబాద్‌లో డ్రగ్స్ ఫ్యాక్టరీ గుట్టు రట్టు

ఆమె ఇచ్చిన సమాచారంతో ఈ తనిఖీలు చేపట్టినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఫ్యాక్టరీ అధికారులు, పోలీసులు తనిఖీలు చేపడుతున్నారు.

'వాగ్దేవి ల్యాబ్స్' అనే పేరుతో ఈ ఫ్యాక్టరీకి లైసెన్స్ ఉన్నా కూడా.. దాని మాటున డ్రగ్స్ తయారీ చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ కర్మాగారంలో ఉత్పత్తి చేసిన డ్రగ్స్‌ను మహారాష్ట్రతో సహా అనేక రాష్ట్రాలకు సరఫరా చేస్తున్నట్లు దర్యాప్తులో తేలింది. గత నెలలో మహారాష్ట్ర పోలీసులు ఒక విదేశీ మహిళ సహా 12 మందిని అరెస్టు చేశారు. వారి నుండి 100 గ్రాముల డ్రగ్స్‌తో పాటూ రూ.25లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. వారు ఇచ్చిన సమాచారంతో నగరంలో తనిఖీలు చేపట్టినట్లు తెలిసింది. నిందితుల్లో ఫ్యాక్టరీ యజమాని శ్రీనివాస్, అతని సహచరుడు తానాజీ పాథే ఉన్నట్లు తెలుస్తోంది.

# గంగమ్మ ఒడికి మహా గణపతి..



**న్యూస్ డెస్క్, 06 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** ఖైరతాబాద్ మహా గణపతికి కనివినీ ఎరుగని రీతిలో భక్తజనం ఘనంగా వీడ్కోలు పలికారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ మార్గ్ వద్ద ఏర్పాటు చేసిన బాహుబలి క్రేన్ పాయింట్ 4 దగ్గర బడా గణపతి నిమజ్జనం అనుకున్న సమయానికే ప్రశాంతంగా ముగిసింది. వేలాది భక్తులు 'గణపతి బప్పా మోరియా' అని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ.. మళ్లీ తిరిగి రావయ్యా వినాయకా.. అంటూ వైభవోపేతంగా సాగనంపారు. నిమజ్జనానికి ముందు ఉత్సవ సమితి సభ్యులు శాస్త్రోక్తంగా తుదిపూజలు నిర్వహించారు.

ఈ ఏడాది 69 అడుగుల ఎత్తుతో శ్రీ విశ్వశాంతి మహాశక్తి గణపతిగా ఖైరతాబాద్ బడా గణపతి భక్తులకు దర్శనమిచ్చాడు. 69 అడుగుల ఎత్తు, 28 అడుగుల వెడల్పుతో ఉన్న ఈ విగ్రహం విశేషంగా ఆకట్టుకుంది. ఇది ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవాల 71వ సంవత్సరం. కోట్లాది మంది భక్తులను నవరాత్రుల్లో బడా గణేషుని దర్శనం చేసుకుని పరవశించిపోయారు. తొమ్మిది రోజుల పూజల అనంతరం సరిగ్గా ఉదయం 7 గంటలకు ఖైరతాబాద్ గణేషుని శోభాయాత్ర ఆరంభమైంది. వెల్డింగ్ వర్క్, టెలిఫోన్ భవన్, తెలుగు తల్లి ఫ్లైఓవర్, సచివాలయం, ఎన్టీఆర్ మార్గ్ మీదుగా వినాయకుడి రథయాత్ర కన్నులపండువగా సాగింది. మధ్యాహ్నం 12 గంటల కల్లా ట్యాంక్ బండ్ చేరుకుంది. సుమారు 70 అడుగుల భారీ క్రేన్ సాయంతో ఖైరతాబాద్ గణపతిని నెమ్మదిగా ఎత్తి, భక్తుల నినాదాల మధ్య హుస్సేన్ సాగర్‌లో గంగమ్మ ఒడికి చేర్చారు.

నగరవ్యాప్తంగా ఉన్న వేలకొద్దీ గణనాథులు గంగమ్మ ఒడికి చేరుకునేందుకు రహదారులపై బారులు తీరారు. దీంతో హుస్సేన్ సాగర్, ట్యాంక్ బండ్ పరిసర ప్రాంతాలు జనసంద్రాన్ని తలపించాయి. మహాగణపతితో పాటు అనేక వినాయక విగ్రహాలు ఒకేసారి దర్శించుకుని భక్తులు పులకించిపోయారు. 'గణపతి బప్పా మోరియా' నినాదాలతో గణపయ్యను కీర్తిస్తూ నినాదాలు చేశారు. 'జై జై గణేశా... బై బై గణేశా' అంటూ ఏకదంతునికి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ అపుర్వ ఘట్టాన్ని వేలాది మంది ప్రజలు స్వయంగా వీక్షించగా.. కోట్లాది మంది టెలివిజన్‌లు, డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా ప్రత్యక్షంగా చూసి పరవశించిపోయారు. ఇక, ఖైరతాబాద్ శోభాయాత్ర జరిగే మార్గంలో ముందుగానే పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. పటిష్ఠమైన భద్రత చర్యలు చేపట్టడంతో బాహుబలి క్రేన్ నంబర్ 4 వద్ద నిమజ్జన కార్యక్రమం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ జరగకుండా ప్రశాంతంగా ముగిసింది.

# కమీషన్లు రావనే కేసీఆర్ ఆ పని చేయలేదు

## : పొంగులేటి

**న్యూస్ డెస్క్, 06 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** కల్వకుంట్ల కుటుంబం పదేళ్లలో భారీగా అవినీతికి పాల్పడిందని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో 8 లక్షల 19 వేల కోట్ల రూపాయల అప్పుల భారం ప్రజలపై మోపిందని ఆక్షేపించారు. శనివారం వనపర్తి జిల్లాలోని పెద్దమందడి మండలం మంగంపల్లిలో ఇందిరమ్మ ఇండ్లకు గృహప్రవేశం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు.

కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పులకు తమ ప్రభుత్వం నెల నెల వడ్డీలు కడుతూనే.. అభివృద్ధిని, సంక్షేమాన్ని జోడెడ్లలా ముందుకు తీసుకుపోతున్నామని ఉద్ఘాటించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని విమర్శించారు. పేదవారిని ఓటు బ్యాంకుగా మాత్రమే చూశారని ఆరోపించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 7 లక్షల కొత్త రేషన్ కార్డులు ఇచ్చామని.. పాత రేషన్ కార్డుల్లో 17 లక్షల మంది పేర్లను చేర్చామని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వం సంవత్సరానికి రెండువేల డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇచ్చి ఉంటే అందరికీ ఇళ్లు వచ్చేవని తెలిపారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.

ఇళ్లు కడితే కమీషన్లు రావని తెలిసి మాజీ సీఎం కేసీఆర్ ఇళ్లను కట్టలేదని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు కడితే కమీషన్లు వస్తాయని తెలిసి ఆ ప్రాజెక్టును చేపట్టారని విమర్శించారు. కాళేశ్వరంలో కేసీఆర్ ప్రభుత్వం భారీగా అవినీతికి పాల్పడిందని ఆరోపించారు. రాబోయే మూడు విడతల్లో ప్రతి గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టిచ్చి ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు.

# రాష్ట్రపతి ముర్ముతో ప్రధాని మోడీ భేటీ



**న్యూస్ డెస్క్, 06 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తో ప్రధాని నరేంద్ర మోడీ భేటీ అయ్యారు. శనివారం సాయంత్రం ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ లో ఆమె అధికారిక నివాసంలో రాష్ట్రపతితో ప్రధాని సమావేశమై పలు కీలక అంశాలపై చర్చిస్తున్నట్లు తెలుస్తుంది. జపాన్, చైనా పర్యటన నుండి ప్రధాని మోదీ తిరిగి వచ్చిన రోజుల తర్వాత ఈ సమావేశం జరిగుతుంది. ఆయన టియాంజిన్‌లో జరిగిన షాంఘై సహకార సంస్థ యొక్క 25వ సమావేశంలో పాల్గొన్నారు, అక్కడ ఆయన చైనా అధ్యక్షుడు జి జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌లతో చర్చలు జరిపిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో రాష్ట్రపతి, ప్రధాని మధ్య జరుగుతున్న సమావేశం కావడంతో ఈ భేటీ ప్రత్యేకతను సంతరించుకుంది. అంతకు ముందు అధ్యక్షుడు మాక్రాన్ తో ప్రధాని మోడీ ఫోన్ ద్వారా మాట్లాడాడు. అనంతరం ఎక్స్ వేదికగా ట్వీట్ చేస్తూ.. అధ్యక్షుడు మాక్రాన్‌తో చాలా మంచి సంభాషణ జరిగింది. వివిధ రంగాలలో ద్వైపాక్షిక సహకారంలో పురోగతిని మేము సమీక్షించాము మరియు సానుకూలంగా అంచనా వేసాము. ఉక్రెయిన్‌లో వివాదాన్ని త్వరగా ముగించే ప్రయత్నాలు సహా అంతర్జాతీయ, ప్రాంతీయ అంశాలపై అభిప్రాయాలను మార్పిడి చేసుకున్నాము. ప్రపంచ శాంతి, స్థిరత్వాన్ని పెంపొందించడంలో భారతదేశం–ఫ్రాన్స్ వ్యూహాత్మక భాగస్వామ్యం కీలక పాత్ర పోషిస్తూనే ఉంటుంది." అని ప్రధాని మోడీ తన ట్వీట్ లో రాసుకొచ్చారు.

కెరటం న్యూస్

ఆదివారం 07 సెప్టెంబర్ 2025

## వెలుగుమట్ల పార్కులో విరబూసిన స్నేహబంధం



**ఖమ్మం బ్యూరో, 06 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** ఏడేళ్ల ఎడబాటు కానీ హృదయాల్లో మాత్రం నిన్నటి తరగతి గదుల జ్ఞాపకాలే! కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ)లో చదివిన స్నేహితులు ఒకరినొకరు మరచిపోలేకపోయారు. ఇంకా జీవితంలో పూర్తిగా స్థిరపడకపోయినా, కొందరు చదువులు కొనసాగిస్తూనే ఉన్నా, మరికొందరు కొత్త ఉద్యోగాల్లో తలమునకలవుతున్నా "మన కేజీబీవీ రోజులు మళ్లీ గుర్తు చేసుకుందాం" అన్న ఆలోచనే వారిని మళ్లీ ఒకే వేదికపైకి తీసుకొచ్చింది.

వాట్సాప్ నుంచి వెలుగుమట్ల వరకూ

కొన్ని చిన్ని చిన్ని సందేశాలు ఫోన్‌లో పలకరింపులు ఓ వాట్సాప్ గ్రూప్. అదే వారందరినీ ఒకే తీగలా మళ్లీ కట్టిపడేసింది. ఆ పిలుపుతో శనివారం వెలుగుమట్ల పార్కులో కలుసుకున్న కేజీబీవీ విద్యార్థినులు మళ్లీ చిన్నారుల్లా గడిపారు. జ్ఞాపకాలలో మునిగి పంచుకున్న చిన్న చిన్న సంఘటనలు, ఆటపాటలు, ఒకరిపై ఒకరు వేసుకున్న సరదా జోకులతో అందరి కళ్లల్లోనూ ఆనందం వెల్లివిరిసింది.

గురువులకు కృతజ్ఞత

తమ జీవితానికి మార్గదర్శకులైన గురువులను కలిసి సత్కరించడం ఆ స్నేహభావ సమ్మేళనానికి మరింత ప్రత్యేకతను తెచ్చింది. శాలువాలు కప్పి "మా ఎదుగుదల వెనుక మీ ఆశీస్సులే ప్రధాన కారణం. మీ ఋణం ఎప్పటికీ తీర్చలేం" అంటూ కృతజ్ఞతాభావాన్ని వ్యక్తం చేశారు. గురువుల ఆశీస్సులు ఎల్లవేళలా తమతో ఉండాలని కోరుకున్నారు.

అరుదైన కలయిక

సాధారణంగా స్నేహితుల కలయికలు చాలా కాలం తరువాతే జరుగుతుంటాయి. కానీ జీవిత ప్రయాణం మొదలైన ఏడేళ్లకే తిరిగి కలుసుకోవడం, బాల్య జ్ఞాపకాలను పంచుకోవడం, గురువులకు కృతజ్ఞత తెలపడం ఖమ్మం కేజీబీవీ విద్యార్థినుల ఈ కలయిక నిజంగా ఒక అరుదైన, హృదయాన్ని తాకే ఘటనగా నిలిచింది.



## 100% కు అభినందనలు



**మధిర టౌన్, 06 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** గడచిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో 100% ఫలితాలతో హ్యాట్రిక్ సాధించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మర్లపాడు ప్రధానోపాధ్యా యులు పి భీమరాజుకి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, జిల్లా విద్యాశాఖ అధికారిణి శ్రీజ గారిచే ఘన సన్మానం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు భీమరాజు మాట్లాడుతూ అట్టడుగు వర్గాల నుంచి వచ్చే విద్యార్థులకు అంకితభావంతో కృషిచేసి, మెరుగైన ఫలితాలు సాధించటంలో విశేష ప్రయత్నం చేసిన తన పాఠశాల ఉపాధ్యాయులకు ఈ విజయం చెందుతుందని, 100% ఫలితాలతో పాటు బాసర త్రిబుల్ ఐటీ లో 2 సీట్లు రాష్ట్రస్థాయిలో జరిగిన ప్రతిభా పాటవ పరీక్షలలో మొదటి, రెండవ స్థానాలలో నిలవడం, రాష్ట్రస్థాయి క్రీడలకు విద్యార్థులు ఎంపిక అవడం విద్యార్థుల యొక్క సత్తా, వారి కృషిని తెలుపుతుందని కొనియాడారు. ఈ విజయపరంపర ఇకముందు కూడా కొనసాగుతుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యా యులను, ఉపాధ్యాయులను గ్రామ పెద్దలు సూరంశెట్టి కిషోర్ గారు, నాగభూషణం, వేమిరెడ్డి పెదనాగిరెడ్డి, శీలం వెంకట రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ నెల్లూరు నాగమణి ఉపాధ్యాయులు టి.చంద్రశేఖర రావు, కె.రమాదేవి, ఈ.వీరయ్య , ఎస్. వెంకటేశ్వర స్వామి, వై.కోటారెడ్డి , ఎల్. బంగారు, ఆర్. రవి, ల్యాబ్ అసిస్టెంట్ ఎన్. రామకృష్ణ, ఆఫీస్ సబార్డినేట్ ఎస్కే నాగూర్ సాహెబ్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపా ధ్యాయులు శిరీష షాహిదా బేగం ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

## నర్రా రమేష్ కు పగడాల నివాళులు



**ఖమ్మం టౌన్, 06 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** ఖమ్మం నగరం సిపిఎం పార్టీ జిల్లా నాయకులు, మాజీ కౌన్సిలర్ కామ్రేడ్ నర్రా రమేష్ అకాల మరణం చెందగా, వారి పార్థివ దేహానికి నివాళు లర్పించిన ఖమ్మం నగర బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, కార్పొరేటర్ శీలంశెట్టి రమా వీరభద్రం, కార్పొరేటర్ బుర్రి వెంకట్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ సెక్రటరీ మెంతుల శ్రీశైలం,BRS పార్టీ 2 టౌన్ కన్వీనర్ జక్కుల లక్ష్మయ్య ,నగర ప్రచార కార్యదర్శి షకీన ,నగర పార్టీ ఈసీ నెంబర్ ఆరెంపుల వీరభద్రం ,నరమళ్ళ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు ఉద్యమానికి చిగుర్లు

▸▸ పెట్టుబడిదారి సమాజానికి చివరిరోజులు ▸▸ మోడీ అంతటి వ్యతిరేకే ఎర్రజెండాకు దండాలు ▸▸ ప్రపంచ ఆధిపత్యాన్ని కోల్పోతున్న అమెరికా ▸▸ ఆదర్శ కమ్యూనిస్టు నర్రా రమేశ్‌కు నివాళులు ▸▸ సంతాప సభలో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని





**ఖమ్మం బ్యూరో, 06 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** ప్రపంచంలోనే కమ్యూనిస్టు ఉద్యమం, సిద్ధాంతాల బలం బలహీనపడిన పరిస్థితుల్లో ఉద్యమాన్ని అంటిపెట్టు కోవటం అనేది గొప్ప కమ్యూనిస్టు లక్షణం...అటువంటి లక్షణమున్న నాయకుడు నర్రా రమేశ్ అని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం అన్నారు. పెట్టుబడిదారి సమాజానికి చివరి ఆశలు కొన్ని ఉన్నాయని తెలిపారు. మళ్లీ కమ్యూనిస్టు ఉద్యమం చిగురించే రోజుల్లో రమేశ్ చనిపోవటం దురదృష్టకర మన్నారు. అనారోగ్యంతో ఖమ్మంలోని ఓ ఆస్పత్రిలో చికిత్సపొందుతూ శనివారం తెల్లవారుజామున మృతి చెందిన మాజీ కౌన్సిలర్, పార్టీ జిల్లా నాయకులు నర్రా రమేశ్ (58) సంతాప సభ పార్టీ జిల్లా కార్యాయలంలో జరిగింది. రమేశ్ భౌతికకాయంపై ఎర్రజెండా కప్పి నివాళులు అర్పించిన అనంతరం సీపీఐ(ఎం) ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సంతాప సభలో తమ్మినేని మాట్లాడారు. కమ్యూనిస్టు, సోషలిస్టు వ్యతిరేకి, మతోన్మాది, అమెరికాకు వంగి వంగి దండం పెట్టిన ప్రధాని మోడీ ఇప్పుడు చైనా వెళ్లి ఎర్రజెండాకు నమస్కరించే పరిస్థితులు వచ్చాయన్నారు. మనమంతా కలిసి అమెరికాను ఎదుర్కోవాలని చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, రష్యా ప్రధాని పుతిన్‌తో కలిసి ఫ్రంట్ ఏర్పాటుకు సిద్ధపడటమే కమ్యూనిస్టు ఉద్యమానికి మంచిరోజులు వచ్చాయనేందుకు నిదర్శనమన్నారు. జాతీయోద్యమం గురించి రమేష్ గొప్పగా పాఠం చెప్పేవాడని, జాతీయోద్యమం అంటే సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటమని వివరించాడని గుర్తు చేశారు. బ్రిటీష్ సామ్రాజ్యవాదులు దేశాన్ని దోపిడీ చేస్తుంటే 200 ఏళ్ల పాటు భారతీయులు పోరాడారని, ఆ పోరాటాన్ని తన గొంతుతో శ్రావ్యంగా వినిపించేవాడు రమేశన్నారు. అమెరికన్ సామ్రాజ్యవాదం బలహీనపడి, ప్రపంచ ఆధిపత్యాన్ని కోల్పోయే స్థితి వచ్చిందన్నారు. ఇదీ కమ్యూనిస్టులు చెప్పేమాట కాదు... ప్రపంచ పెట్టుబడిదారులు కూడా అంగీకరిస్తున్న విషయమన్నారు. రమేశ్ ఆశయాన్ని ముందుకు తీసుకెళ్లటమే మనందరి ముందున్న కర్తవ్యమని తెలిపారు. రమేశ్‌కు పార్టీ కేంద్ర, రాష్ట్ర కమిటీల తరఫున హృదయపూర్వక నివాళులర్పించారు.

నర్రా రమేశ్‌లో గొప్ప కమ్యూనిస్టు లక్షణాలు

నర్రా రమేశ్ మరణం చాలా బాధాకరమన్నాని, అతని శక్తిసామర్థ్యాలు ప్రత్యేకమైనవని తమ్మినేని తెలిపారు. మాట్లాడటం, ప్రజల్లోకెళ్లటం...సిద్ధాంతాన్ని అర్థం చేసుకోవటం, ప్రజల పట్ల అంకితభావంతో పనిచేయటం, స్నేహబంధాలు ఏర్పరుచు కోవటం రమేశ్‌కున్న గొప్ప లక్షణాలన్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే రమేశ్‌కున్న సామర్థ్యాలను బట్టి చూస్తే జిల్లా నాయకుల్లో ఏ ఒక్కరికన్నా తక్కువ కాదన్నారు. నిర్మాణ సామర్థ్యం, దక్షత, సైద్ధాంతిక స్పష్టత ఉన్న కామ్రేడన్నారు. ఆస్థాయి ఆలోచనలు కలిగిన వారు కూడా కుటుంబం, ఆర్థిక పరిస్థితులు, ఇతర కష్టాలు, ఆరోగ్య పరిస్థితుల వల్లనో పరిమితులు పెట్టుకుంటారు. కానీ ఇవేవీ కారణాలు కాకుండానే రమేష్ తనకు తానే పరిమితి విధించుకున్నారని, ఆ సామర్థ్యాలను పార్టీకి వినియోగించకుండా దూరమయ్యారన్నారు. పార్టీ కార్యకర్తలు, నాయకుల్లో ముఖ్యమైన రెండు లక్షణాలను గమనిస్తున్నా మని, కొద్దిమంది పార్టీ సిద్ధాంతాన్ని, ఆశయాన్ని అర్థం చేసుకొని నమ్మి, తుదికంటా పార్టీకి కట్టుబడి పనిచేస్తారని, సిద్ధాంతం పట్ల విశ్వాసం కలిగి ఉంటారన్నారు. కానీ వారిలో ఎక్కువమందికి ప్రజలతో సన్నిహిత సంబంధాలు ఉండటం కష్టమనీ, అదీ వాళ్లలోపమని కాదు, వాళ్లు పెరిగిన తీరు, ప్రజలతో కలిసిపోయే టాలెంట్, ప్రజల నాడిని అర్థం చేసుకొనే స్వభావంలో పరిమితులు ఉండొచ్చుఅన్నారు. పార్టీ సిద్ధాంతాన్ని, మార్క్సిజాన్ని అర్థం చేసుకోవటం వేరు... దానికి అతీతంగా ఇవ్వాళ ఉన్న సమాజం అవసరాలను అర్థం చేసుకొని ప్రజలతో కలిసిపోవటం వేరన్నారు. ఇవి రెండూ మిక్స్‌కానప్పుడు ప్రజానాయకులు కాలేరరని, పార్టీ నాయకులు మాత్రమే కాగలుగుతారన్నారు. ప్రజల్లో రాణింపు తెచ్చుకోవటంలో వీరిలో పరిమితులు ఉంటాయన్నారు. రెండో రకం చాలా పాపులర్‌గా ఉంటారు... ప్రజలను సూదంటిరాయిలా ఆకర్షిస్తారు... కానీ సిద్ధాంతాలు శూన్యంగా ఉంటాయన్నారు. ఇలాంటి వాళ్లు చాలా స్పీడ్‌గా పెరుగుతారు... కానీ ఎన్నాళ్లు ఉంటారో...ఎప్పుడు బయటకు పోతారో తెలియదన్నారు. ఆ రకమైన అనుభావాలు కూడా చాలా ఉన్నాయని, ఇవి రెండు లక్షణాలు కూడా ఒకే మనిషిలో ఉండటమనేది చాలా అరుదన్నారు. ఈ రెండు లక్షణాలు ఉన్న ఆదర్శ కమ్యూనిస్టు కామ్రేడ్ నర్రా రమేశ్ అని వివరించారు. వ్యక్తిత్వ విషయాల్లో ఒకటి, అర లోపాలు చూపి దానిని బట్టి అంచనా వేయటమనేది కరెక్ట్ కాదన్నారు. మనిషి జీవితంలో అనేక కోణాలు ఉంటాయని, కానీ ప్రజలకు సంబంధించి ఏ ఆశయం కోసమైతే అంకితమయ్యామో దానిని పాటించటం.. ముందుకు తీసుకుపోవటంలో రమేశ్ నిర్వహించిన ప్రాత అనేకముందన్నారు. 58 ఏళ్ల వయసులో సుమారు 40-45 ఏళ్లపాటు అదే ఆశయానికి కట్టుబడి ఉండటం, వేరే స్వార్థం లేకుండా ఉండటం... అనారోగ్యంలోనూ పార్టీ గురించి ఆలోచించటం నర్రా రమేశ్‌లో ఉన్న ఉత్తమ కమ్యూనిస్టు లక్షణమని తెలిపారు. కుటుంబం ఇబ్బందులపాలైనా పార్టీ ఇబ్బందుల పాలుకాకూడదు అనే ఆలోచన చేసిన వారే గొప్ప కమ్యూనిస్టన్నారు. దురదృష్టవశాత్తు ఆయన శక్తిసామర్థ్యాలను పూర్తిగా వినియోగించే ఆలోచన తను చేయలేకపోయాడన్నారు. ఆయన ఆలోచనను తీర్చిదిద్ది, లోపాలను అధిగమించే విషయంలో మేము కూడా సరైన కృషి చేయలేదేమో..! అనిపిస్తోందని తమ్మినేని ఆవేదన చెందారు. రమేశ్ నుంచి పట్టుదలను అంకితభావాన్ని మనం నేర్చుకోవాల్సి ఉందన్నారు. కష్టసమయంలో కూడా కమ్యూనిస్టు ఉద్యమాన్ని అంటిపెట్టుకోవటం అనేది సాధారణ విషయం కాదన్నారు. విద్యార్థి, యువజన ఉద్యమంలో నర్రా రమేశ్ కీలకంగా వ్యవహరించారని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ తెలిపారు. పార్టీ అవసరాలు ఎక్కడున్నాయంటే అక్కడికెళ్లి పనిచేశాడని గుర్తు చేశారు. చిన్న వయస్సులోనే వామపక్ష భావాల వైపు వచ్చిన నర్రా రమేశ్ ఖమ్మం నగర ఉద్యమంలో కీలకంగా వ్యవహరించారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. పేదల ఇండ్ల స్థలాలు, మంచినీటి సమస్యపై కౌన్సిలర్‌గా గళమెత్తారన్నారు.


ర్యాలీగా నర్రా రమేశ్ అంతిమయాత్ర

నర్రా రమేశ్ అంతిమయాత్ర నగరంలో ర్యాలీగా సాగింది. సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయం నుంచి భౌతికకాయాన్ని ప్రదర్శనగా బురహాన్‌పురంలోని ఆయన స్వగృహానికి తీసుకెళ్లారు. అక్కడి నుంచి ప్రకాశ్‌నగర్‌లోని వైకుంఠ ధామం వరకు యాత్ర సాగింది. అక్కడ రమేశ్ అంత్యక్రియలు నిర్వహించారు. నర్రా రమేశ్‌కు భార్య నాగలక్ష్మి, కుమార్తె లోహిత, కుమారుడు లిఖిత్ ఉన్నారు. ఆయన సతీమణి నాగలక్ష్మి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టులో పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పనిచేస్తున్నారు. ఈ సంతాప సభలో ఈ సంతాపసభలో కార్పొరేటర్లు యర్రా గోపీ, యల్లంపల్లి వెంకట్రావ్, బి.వెంకట్‌కుమార్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, ఏజె రమేశ్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ, పి.రాజారావు, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కళ్యాణం వెంకటేశ్వరరావు, మాచర్ల భారతి, బుగ్గవీటి సరళ, సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు, బొంతు రాంబాబు, మాదినేని రమేశ్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, పార్టీ సీనియర్ నాయకులు పి. సోమయ్య, ఎం.సుబ్బారావు, దేవేంద్ర, పొన్నం వెంకటేశ్వరరావు, సీపీఐ జిల్లా నాయకులు శింగు నర్సింహారావు, ప్రముఖ రచయిత మువ్వా శ్రీనివాసరావు, సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా నాయకులు సీవై పుల్లయ్య, అశోక్, డాక్టర్ చీకటి భారవి తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా వదంతులు నమ్మొద్దు

### మండలంలో సమస్యల పరిష్కారం కోసమే ▸▸ డిప్యూటీ సిఎం ను కలిసిన మాట వాస్తవం

**చింతకాని, 06 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** మండలంలో రాజకీయం ఒక్క సారిగా వేడెక్కింది ఖమ్మం జిల్లాలో తెలుగుదేశం పార్టీ ఏర్పడిన నాటి నుండి తుమ్మల ప్రధాన అనుచరుడిగా అప్పటి ముఖ్య మంత్రి నందమూరి తరక రామరావు నుండి నారా చంద్రబాబు నాయుడు హయాం వరకు తెలుగుదేశం పార్టీ లో మచ్చ లేని నాయకుడిగా తన దైన శైలిలో ప్రజా సమస్యల పై పోరాటం చేస్తూ రాష్టం విడిపోయిన తరుణంలోను ఆరోజు రాజకీయ కాలానుగుణంగా తుమ్మల వెంట తన రాజకీయ ప్రయాణం తెలుగు దేశం నుండి అప్పటి తెలంగాణా రాష్ట్ర సమితి(టిఆర్ఎస్) పార్టీ లో చేరి మండల ప్రజల సమస్యల పై పోరాటం చేస్తూ వయసు సహకరించక పోయిన మండలంలో మంచి పేరు సంపాదించుకున్న నాయకుడు పెంట్యాల పుల్లయ్య. శనివారం మండలంలో ఒక్కసారిగా పార్టీ మారుతున్నటు వస్తున్న వార్తలను కొట్టి పారేశారు. పెంట్యాల పుల్లయ్య ప్రజలకు సోషల్ మీడియా వదంతులు నమ్మదు అని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు మరియు విద్యుత్ శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క ని కలిసిన మాట వాస్తవం అని మండలంలో ప్రజా సమస్యల పరిష్కారం మల్లు భట్టి విక్రమార్క కి పాలు వినతులు అందించారు. మండల వ్యాప్తంగా యూరియా కొరత నేపథ్యంలో చింతకాని మండలానికి యూరియా బ్యాగుల కేటాయింపులు కొంతమేర పెంచాలని మరియు రెండు గ్రామాలకు కలిపి ఒక సొసైటీ గోడౌన్లను ఏర్పాటు చేయాలని, ప్రొద్దుటూరు గ్రామంలో మండలంలోని మరికొన్ని గ్రామాల్లో అర్హులైన నిరుపేదలకి కొంతమందికి ఇల్లు అందలేదు. ఇందిరమ్మ ఇల్లు మరికొన్ని కేటాయింపులు ప్రొద్దుటూరు గ్రామానికి మరియు మండలంలో ఆయా గ్రామాలకు పెంచాలని, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు ప్రొద్దుటూరు గ్రామంలో వెనక్కి వెళ్ళిపోయాయి. వాటిని తిరిగి ఇప్పించాలని, స్వగ్రామం ప్రొద్దుటూరు తోపాటు ఆయా పంచాయతీల్లో నిధులు కొరతతో అభివృద్ధి, పారిశుద్ధ్యం కొంతమేర వెనకబడుతుంది అని ఎమ్మెల్యే ఫండ్స్ ద్వారా మా గ్రామానికి మండలంలోని గ్రామాలకు పంచాయతీలకు విరివిగా నిధులు కేటాయించాలని పలు అంశాలపై మాత్రమే రాష్ట్ర డిప్యూటీ సీఎం కి వినతి పత్రం అందజేశాను అని పెంట్యాల పుల్లయ్య తెలిపారు ఇందులో ఎలాంటి రాజకీయ ప్రస్తావన జరగలేదు అని మండల ప్రజలు సానుభూతి పరులకు తెలిపారు.



## రైతు నేత ఎన్ వి ని పరామర్శించిన మంత్రి తుమ్మల




**ఖమ్మం టౌన్, 06 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** ఇటీవల అనారోగ్యానికి గురై 3 వ డివిజన్ జయనగర్ కాలని లోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న రైతు నాయకులు నల్లమల వెంకటేశ్వర రావు ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కలిసి పరామర్శించారు. అనంతరం ఆయన ఇంటి పక్కన ఉన్న డ్రాగన్ తోట ను పరిశీలించారు. తుమ్మలతో పాటు రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు సాధు రమేష్ రెడ్డి, ఏడుకొండలు, మలీదు మనీష్ తదితరులు పాల్గొన్నారు.

## 85 వేలకు లడ్డూ వేలంలో దక్కించుకున్న అంగులూరి బబ్లూ




**ఖమ్మం టౌన్, 06 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** నగరంలోని 57వ డివిజన్లో ఏర్పాటుచేసిన శ్రీ సాయి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండప వద్ద నవరాత్రులు పూజ చేసుకున్న లడ్డును వేలంపాటలో అంగులూరి బబ్లు అనే వ్యక్తి ఏకంగా 85వేలకు పాడుకున్నాడు. సవరాల కాలనీలో ఏర్పాటుచేసిన శ్రీ సాయి గణేష్ ఉత్సవ కమిటీ 9 వసంతాలు పూర్తిచేసుకుని పదవ వసంతంలోకి అడుగు పెట్టింది. గణేష్ లడ్డూలు ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కమిటీ సభ్యులు 85 వేల వరకు పాడుతూ పోటీపడ్డారు. కాగా అంగులూరి బబ్లు 85 వేలకు లడ్డూలు దక్కించుకున్నాడు. ఈ సందర్భంగా అంగులూరి బబ్లు మాట్లాడుతూ... వినాయకుడి లడ్డూ వేలంపాటలో ప్రతి ఏడు పాల్గొంటానని, ఈ ఏడు ఎలా అయినా లడ్డూను దక్కించుకోవాలని 85 వేలకు పాడుకున్నట్లు తెలిపాడు. 85 వేలకు లడ్డు ను దక్కించుకున్న లడ్డూ కుటుంబ సభ్యులను కమిటీ సభ్యులు శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, డివిజన్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ శోభాయాత్రను ప్రారంభించిన మంత్రి తుమ్మల




**ఖమ్మం టౌన్, 06 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** ఖమ్మం నగరంలో వినాయక నిమజ్జనం సందర్భంగా గణేష్ శోభాయాత్రను రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి గాంధీ చౌక్ వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ ఖమ్మం నగరంలో గణేష్ శోభాయాత్ర వైభవంగా నిర్వహించాలని, 9 రోజుల పాటు భక్తితో నవరాత్రి ఉత్సవాలను చేశామని అన్నారు. గణేష్ శోభా యాత్ర వైభవంగా జరిగేందుకు జిల్లా కలెక్టర్ పోలీస్ కమీషనర్, మేయర్, మున్సిపల్ కమీషనర్ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని అన్నారు. ఖైరతాబాద్ మహా గణేష్ శోభా యాత్ర ముగిసి గంగమ్మ తల్లి ఒడ్డుకు చేరుకుందని, ప్రస్తుతం ఖమ్మం నగరంలో శోభాయాత్ర ప్రారంభమవుతుందని అన్నారు. గణేష్ దయవల్ల రాష్ట్రంలో మంచి వర్షాలు పడి పంటలు బాగుండాలని, రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపే శక్తి ఆ గణనాథుడు ముఖ్యమంత్రికి ఇవ్వాలని కోరారు.ఖమ్మం జిల్లా పరిపాలన రాష్ట్రానికి ఆదర్శంగా ఉండేలా కలెక్టర్ నేతృత్వంలో నడపడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఖమ్మం నగరానికి మంచి కార్యక్రమాలు చేసిన కలెక్టర్ గా అనుదీప్ దురిశెట్టి మంచి పేరు తెచ్చుకోవాలని మంత్రి సూచించారు. గత సంవత్సరం మున్నేరు నదికి భారీ వరదలు వచ్చి ఖమ్మం ప్రజలు చాలా ఇబ్బంది పడ్డారని, గణనాథుని దయవల్ల బాగా పని చేసి ప్రాణ నష్టం జరగకుండా, అన్ని సౌకర్యాలు కల్పించి పెద్ద ఎత్తున పునరావాస కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. వినాయకుడి ఆశీర్వాదంతో నగరంలో ప్రారంభించిన కేబుల్ బ్రిడ్జి, రిటైనింగ్ వాల్, ఖమ్మం ఖిల్లా రోప్ వే వంటి అనేక అభివృద్ధి పనులు త్వరగా పూర్తి కావాలని మంత్రి ఆకాంక్షించారు. గణేష్ శోభాయాత్ర, నిమజ్జన కార్యక్రమాన్ని భక్తులు ప్రశాంతంగా సజావుగా జరుపు కోవాలని, ఎక్కడ ఎటువంటి పొరపాట్లు జరగవద్దని అన్నారు. సజావుగా వినాయక నిమజ్జనం నిర్వహించడంలో ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులు, అధికారులకు, పోలీసులకు సహకారం అందించాలని మంత్రి సూచించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ అంగరంగ వైభవంగా నవరాత్రి ఉత్సవాలు ముగించుకుని గణనాథులు నిమజ్జనానికి సిద్ధం అయ్యాయని, మంత్రి ఆదేశాల మేరకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేశామని అన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని లోటు పాట్లను భర్తీ చేశామని అన్నారు. వినాయక నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా అధికారులకు సంపూర్ణ సహకారం అందించాలని, ప్రతి ఒక్కరూ స్వీయ నియంత్రణ పాటించాలని అన్నారు. ఖమ్మం జిల్లా ప్రజల మీద విఘ్నేశ్వరుని ఆశీర్వాధం ఉండాలని ప్రజలందరికీ సుఖసంతోషాలు అందాలని ప్రార్థిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మేయర్ పునుకోల్లు నీరజ, మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## బై బై అమెరికా...

### స్వదేశానికి పయనమైన ఎంపీ వద్దిరాజు

### విమానాశ్రయం లో ఘనంగా వీడ్కోలు పలికిన తెలుగు ప్రజలు




**హైదరాబాద్ బ్యూరో, 06 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అమెరికా పర్యటనను దిగ్విజయంగా ముగించుకుని స్వదేశానికి తిరిగి పయనమయ్యారు.ఎంపీ రవిచంద్ర అమెరికా రాజధాని వాషింగ్టన్ డీసీ సమీపాన లీస్ బర్గ్ వద్ద జరిగిన గ్లోబల్ మున్నూరుకాపు అసోసియేషన్ ఆధ్వర్యాన జరిగిన మహాసభ (కన్వెన్షన్)కు ముఖ్య అతిథిగా హాజరైన విషయం తెలిసిందే.

గత నెల 31 వతేదీన అమెరికా పర్యటనకు వెళ్లిన ఆయన శనివారం రాత్రి (అమెరికా కాలమానం ప్రకారం శనివారం ఉదయం)వాషింగ్టన్ డీసీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి తిరిగి పుట్టిన గడ్డకు బయలుదేరారు. విమానాశ్రయంలో ఎంపీ రవిచంద్రకు గ్లోబల్ మున్నూరుకాపు అసోసియేషన్ కన్వీనర్ సంగని రజనీకాంత్ పుష్పగుచ్ఛమిచ్చి శాలువాతో సత్కరించి ఘనంగా వీడ్కోలు పలికారు.అసోసియేషన్ గ్లోబల్ కన్వెన్షన్ కు ముఖ్య అతిథిగా హాజరవ్వడంతో పాటు, పలువురు ప్రవాస భారతీయ తెలుగు ప్రముఖులతో సమావేశమై వారికి ఎదురవుతున్న సమస్యల గురించి ఎంపీ రవిచంద్ర అడిగి తెలుసుకున్నారు.విద్య, ఇమ్మిగ్రేషన్ , భద్రత, కుటుంబ సంక్షేమం, వైద్యారోగ్య,ఆర్థిక భద్రత, అవసరమైన న్యాయ సహాయం గురించి వారితో ఆయన కూలంకషంగా చర్చించారు.అమెరికాలో తెలుగు వారికి ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఎంపీ రవిచంద్ర హామీనిచ్చారు. తన పర్యటనలో భాగంగా ఆయన అమెరికాలోని వివిధ పరిపాలన విభాగాలు పని చేస్తున్న తీరుతెన్నులు, అత్యుత్తమ విధానాల గురించి అధ్యయనం చేశారు. వాషింగ్టన్ డీసీ, న్యూయార్క్, న్యూజెర్సీ, పెన్సిల్వేనియా తదితర ప్రాంతాలను సందర్శించి అక్కడ ప్రభుత్వ విధానాల అమలును ఎంపీ రవిచంద్ర నిశితంగా పరిశీలించారు.స్వదేశానికి తిరిగి పయనమైన ఎంపీ వద్దిరాజుకు వాషింగ్టన్ విమానాశ్రయంలో సంగని రజనీకాంత్ తదితర ప్రముఖులు ఘనంగా వీడ్కోలు పలికారు.

## రిచ్ మాక్స్ లో ఘనంగా ఓనం వేడుకలు



**హైదరాబాద్ బ్యూరో, 06 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మలయాళీలు అత్యంత ఘనంగా జరుపుకునే బోనం పండుగ వేడుకలు రిచ్ మాక్స్ ఫిన్ వెస్ట్ గోల్డ్ లోన్ కంపెనీ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 15 శాఖలలో చైర్మన్ అడ్వకేట్ జార్జ్ జాన్ ఆదేశాల మేరకు జోనల్ హెడ్ అలెక్స్ సీనియర్ రీజినల్ మేనేజర్ ఉపేందర్ , ఏరియా మేనేజర్ తిరుపతి క్లస్టర్ మేనేజర్లు మహేందర్ ,కళ్యాణ్, శంకర్ సికింద్రాబాద్ పారడైజ్ సర్కిల్ లో ఉన్న రీజినల్ కార్యాలయంలోన ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సంస్థ సీఎండీ అడ్వకేట్ జార్జ్ జాన్ మాట్లాడు దేశవ్యాప్తంగా 150 పై చిలుకు ఉన్న తమ అన్ని శాఖలలో ఈ ఓనం పండుగలు అత్యంత ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందన్నారు, ఈరోజు వరకు కూడా ఎంతో నమ్మకంగా కష్టమర్ దేవుల యొక్క ఆలోచన విధాలకు అనుగుణంగా పనిచేస్తూ ఎక్కడ కస్టమర్లకు ఇబ్బంది లేకుండా వారి తక్షణ ఆర్థిక పరమైన అవసరాలకు బంగారం పైన రుణాలిచ్చే ఆత్మీయ నేస్తంగా రిచ్ మాక్స్ గోల్డ్ లోన్ ప్రారంభించాం అన్నారు ఓనం పండుగ ప్రపంచవ్యాప్తంగా ఉన్న మలయాళీలు ఎంతో ఘనంగా నిర్వహించుకుంటారు, ఈ పండుగ సందర్భంగా సాంప్రదాయంగా వస్తున్న ఆచార వ్యవహారాలు కొనసాగిస్తూ ఆనాటి తరం యొక్క గొప్పతనాన్ని ఈనాటి తరానికి అందించాలని తమ సంస్థ నిరంతరం ప్రయత్నిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగు చలనచిత్ర పరిశ్రమ జెట్టి సినిమా హీరో కృష్ణ మలినేని మాట్లాడుతూ దేశంలో భాషలో సంస్కృతులు సాంప్రదాయాల కలయికతో ముందుకు సాగడమే అతి గొప్ప విజయం అన్నారు.ఈ సందర్భంగా రిచ్ మాక్స్ గోల్డ్ లోన్ సంస్థను పలువురు అభినందించారు,



తెలంగాణ ప్రాంత పిఆర్ఓ సిహెచ్ భద్ర మాట్లాడుతూ దేశంలోని అతి గొప్ప సంస్థ అతి తక్కువ సమయంలోనే అత్యంత వేగంగా విస్తరిస్తూ భవిష్యత్తులో బ్యాంకుగా విస్తరించే రిచ్ మాక్స్ గోల్డ్ లోన్ కంపెనీలో పనిచేయడం ఉద్యోగులకు ముఖ్యంగా కస్టమర్లకు ఒక వారధిగా స్నేహితుడు స్నేహితురాలాగా ఎప్పుడూ కూడా అన్ని వేళలో సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తూ ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో 15 బ్రాంచీలకు చెందిన బ్రాంచ్, మేనేజర్లు అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్లు సీనియర్ సిఆర్ఎలు, జూనియర్ సిఆర్ఏలు తదితరులు పాల్గొని, శుభాకాంక్షలు తెలుసుకొని మరింత సమర్థవంతంగా కష్టపడి తెలంగాణ రాష్ట్రంలో 100 శాఖల ఏర్పాటు కోసం చైర్మన్ గారి ఆలోచన విధానంతో అభివృద్ధికి తోడ్పడతామని ఆనందాన్ని వ్యక్తపరిచారు అందరికీ ఓనం పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## తొర్రూర్ హరిహర క్షేత్రం వినాయకుని నిమజ్జనం



**తొర్రూర్,౦6 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** తొర్రూర్ లోని మహబూబాద్ రోడ్డు నందు గల హరిహర క్షేత్రం అయ్యప్ప స్వామి దేవాలయం లో వినాయక నవరాత్రులు దిగ్విజయంగా పూర్తి చేసుకొని వినాయకున్ని నిమజ్జనం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆలయ పూజారి శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో తొమ్మిది రోజులపాటు పూజలు అందుకున్న గణనాయకున్ని మంత్రోచ్ఛరణాల మధ్య ఉద్వాసన పలికి నిమజ్జనం చేయడం జరిగింది. భక్తుల ఆధ్వర్యంలో శోభాయాత్ర నిర్వహించి నిమజ్జనం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు చింతల సురేష్ మానస, తోట రమేష్ యాదవ్, సందీప్ గౌడ్, సన్నీ, రేవంత్ పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుని పూజా కార్యక్రమంలో పాల్గొన్న జనసేన నాయకులు : ప్రేమ కుమార్



**అల్లాపూర్,06 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** కూకట్పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ లో ఆర్యన్స్ యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యులు డి.శ్రీను ఆహ్వానం మేరకు విఘ్నేశ్వరుని విశేష పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు జనసేన పార్టీ కూకట్పల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరినీ సుభిక్షంగా ఉండేలా చూడాలని కోరుకున్నట్టు తెలియజేశారు పూజ అనంతరం కమిటీ సభ్యులు ప్రేమ కుమార్ ని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గ జనసేన నాయకులు వేముల మహేష్, పోలేబోయిన శ్రీనివాస్, గడ్డం వీర, పులగం సుబ్బు మరియు కమిటీ సభ్యులు, స్థానిక కాలనీ వాసులు తధితరులు పాల్గొన్నారు.